

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 17 సెప్టెంబర్ 2024 10పేజీలు








# బై బై గణేషా..

## - భక్తి శ్రద్ధలతో వినాయకుల శోభయాత్ర

## - పోలీసుల భారీ బందోబస్తు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తొమ్మిది రోజుల పాటు భక్తులతో పూజలందుకొన్న గణనాథులను చివరి రోజు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, వాహనాల్లో నిలిపి మండపాల వద్దనుండి గణపతి బొప్పా మోరియా అంటూ భారీగా శోభ యాత్ర నిర్వహించి, డప్పు చప్పుళ్ళు, డీజే సౌండ్స్ మధ్య నృత్యాలు చేస్తూ సాగనంపుతూ ఆలయ గుడి చెరువులో నిమజ్జనం చేశారు. గణనాథుల నిమజ్జనం కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.









### గణేష్ నిమజ్జనానికి పటిష్ట

# బందోబస్తు ఏర్పాటు

- సిసి కెమెరాల పర్యవేక్షణలో శోభాయాత్ర
- ప్రధాన చోట్ల రూఫ్ టాప్ బందోబస్త్ ఏర్పాటు
- అధికారులకు పలు సూచనలు చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని జాన్ విల్సన్ హాలు నందు గణేష్ నిమజన బందోబస్తులో పాల్గొనే అధికారులకు సోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, నిమజ్జన కేంద్రాలయిన మానకొండూరు చెరువు , చింతకుంట కెనాల్ , కొత్తపల్లి చెరువులతో పాటు , గణేష్ శోభాయాత్ర జరిగే రూట్‌ల యందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు పూర్తిచేశామని పేర్కొన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర ముఖ్యమైన (మిగతా 2లో)



### భక్తిశ్రద్ధలతో నిమజ్జనం

2లో..

# వైభవంగా చేపట్టాలి

సూర్య రాజన్న సిరిసిల్ల

- నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలి
- సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



### నేడు ప్రజా పాలన దినోత్సవం

2లో..

# వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

సూర్య జగిత్యాల ప్రతినిధి

- అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై పతాకావిష్కరణ
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



# నేడు ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 వ రోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించుటకు ఆదేశాలు జారీ చేసిందని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణ చేయాలని తెలిపారు. ప్రజా పాలన దినోత్సవ వేడుకలను కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటగా జాతీయ గీతం ఆలపించిన తర్వాత, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు



చేస్తున్న సంక్షేమ పథకాలపై ముఖ్య అతిథిచే ప్రసంగం ఉంటుందని తెలిపారు. మైక్ ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు కలిగి ప్రసంగానికి అవాంతరం కలుగకూడదని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం 10 గంటలోగా ఉద్యోగులు కార్యాలయానికి హాజరు కావాలని పేర్కొన్నారు. ప్రోటోకాల్, షామియా మొదలగు వాటికి సంబంధించినవి చూసుకోవాలని ఆర్డీఓలకు కలెక్టర్ సూచించారు. అంబులెన్స్, ప్రథమ చికిత్స కు సంబంధించిన మందులు, ఓ. ఆర్. స్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, తహశీల్దార్లు అందరూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలో పంచాయతీ సెక్రటరీలు జెండా ఎగురవేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు రాకూడదని, నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ పరిసరాలను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతం రెడ్డి, జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓ లు మధుసూధన్, శ్రీనివాస్, డిఎస్పీ రఘు చందర్, కలెక్టరేట్ ఏ. ఓ. హన్మంత రావు, జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని కలిసిన ఎస్టీటీ రాష్ట్ర శాఖ బాధ్యులు

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం వినతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర శాఖ బాధ్యులు సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్టిటి రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం ఎస్టీటీల కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించడానికి



తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టిటీ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు కరివేద మహిపాల్ రెడ్డి, అరికెల వెంకటేశం వ్యవస్థాపక అధ్యక్షులు మధుసూదనరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాం శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీధర్ రెడ్డి, శాంతి కిరణ్, శశిధర్ లతోపాటు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు విజేందర్ రెడ్డి, శేఖర్ గారు, మండల భాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ వొడితల రాజేశ్వర్ రావు 93వ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు హుజురాబాద్ పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వొడితల రాజేశ్వర్ రావు పేదల పక్షాన నిలబడి వారి కనీస అవసరాలు తీర్చడానికి ప్రయత్నం చేశాడని, గల్లి నుండి ఢిల్లీ వరకు అందరితో కలివిడిగా మెదిలి హుజురాబాద్ అభివృద్ధికి తనవంతు సహాయం చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజలకు సేవ చేయడంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ ముందు ఉంటున్నారని, రాబోయే కాలంలో హుజురాబాద్ ప్రజలకు ప్రణవ్ మరింత సేవ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు సలీం, కిరణ్, సతీష్ రెడ్డి, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి లో ఘనంగా నిమజ్జన వేడుకలు

**సూర్య కొత్త పల్లి**

కొత్తపెల్లి పట్టణంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు జరిగాయి. పట్టణంలో పురవీధుల్లో నృత్యాలు చేస్తూ పెద్ద ఎత్తున యువత ప్రజలు పాల్గొన్నారు. కొత్తపెల్లి పట్టణంలో చెరువు వద్ద మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కౌన్సిలర్లు అధికారులు హాజరై నిబంధన ఏర్పాట్లను నిరంతరం పరిశీలిస్తూ నిమజ్జన వేడుకలను వీక్షించారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ నిమజ్జనం కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వోపా నూతన కార్యవర్గం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఎన్నికలు, నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం రాత్రి కరీంనగర్‌లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. అధ్యక్షులుగా గద్దె సత్యనారాయణ, ప్రధానకార్యదర్శిగా గాలిపెల్లి శంకరయ్య, కోశాధికారిగా యాస్వాడ అంజయ్య, ఉపాధ్యక్షులుగా దుంపటపెల్లి లక్ష్మీనారాయణ, కట్ట నాగభూషణాచారి, సత్యనారాయణ, చిలుముల వెంకటేశ్వర్లు. సంయుక్త_కార్యదర్శులుగా ఈరోజు భీష్మాచారి, తిప్పర్తిఅంజయ్య, వద్దూరి బ్రహ్మానందం, లింగంపేట సత్యన్న, కార్యనిర్వహణకార్యదర్శిగా గాలిపెల్లి బ్రహ్మచారి, సంస్కృత కార్యదర్శిగా కందుకూరి రామానంద తీర్థ, కార్యవర్గ సభ్యులుగా రావుల చొక్కయ్య, గోవులకొండ శ్రీనివాస్, కర్ణకంటి కుమారస్వామి, పాలకొండ శేఖర్, దేవరకొండ ముత్యం, వంగల సత్యనారాయణ, లోకోజు కమలాకర్, కట్ట రామకృష్ణ, కట్ట నాగభూషణం, కందుకూరి సత్యనారాయణ. పెద్దపల్లి రాజు, రంగు గోవర్ధన్‌లు ఎన్నిక కాగా వోపా రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కట్ట విష్ణువర్ధన్, హరిహరా చారి, రావుల నిరంజనాచారి, గద్దె సత్యనారాయణ, సింహరాజు కోదండరాములు, తిప్పర్తి రమేశ్, ఎర్రోజు రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులు పూర్తిచేసుకుని గణనాథుడు గంగమ్మ ఒడికి చేరారు

**సూర్య బోయినపల్లి.**



బోయిన్పల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని నిమజ్జనం కోసం తీసుకువెళ్లేందుకు వాహనాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి అత్యంత భక్తి శ్రద్ధలతో చిన్నారుల నృత్యాలతో పురవీధుల గుండా తీసుకువెళ్లి మండల కేంద్రంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. కాగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బోయినపల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో నిమజ్జనం జరిగే చోట పలు చర్యలు తీసుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో నిమజ్జనం వైభవంగా చేపట్టాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

వినాయక మండపాల నిర్వాహకులు నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ నెల 17న మంగళవారం వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలో చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ పలు శాఖల అధికారులు సోమవారం పరిశీలించారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తిశ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అధికారులు సూచించిన మేరకు సౌండ్ బాక్సు పెట్టుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కలెక్టర్ వెంట సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ కమి షనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు

*(మొదటి పేజీ తరువాయి)*

చోట్ల పూర్తి స్థాయిలో సీసీ కెమెరాల ఏర్పాటు చేశామని, పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో రూఫ్ టాప్ లో సైతం బందోబస్త్ ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారులు, సిబ్బంది అంతా నిమజ్జన కార్యక్రమం ముగిసే వరకు అప్రమత్తంగా వుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం జరిగేలా పోలీస్ పరంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరైనా పోలీసులు జారీచేసిన నియమాలు ఉల్లంఘించి ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఎ లక్ష్మీనారాయణ, ఏసీపీ లు శ్రీనివాస్ (సి. ఎస్. బి.), నరేందర్ (టౌన్), కాశయ్య, మాధవి, విజయ్ కుమార్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రవక్త బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి

**- మిలాద్-ఉన్-నబీని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకోవాలి**

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శాంతి, కరుణ, సోదరభావాన్ని చాటి చెప్పే మహమ్మద్ ప్రవక్త గారి బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి లాంటివని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్- నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు, సోదరీ మణులందరికీ వెలి చాల రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధించిన సబ్ర్ (సహనం), సిదక్ (సత్యనిష్ఠ), తహారత్ (పవిత్రత), జకాత్ (సహాయం) రహ్మ (దయ) అనే పంచ సూత్రాలు మానవీయ జీవితానికి బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ప్రతీ ముస్లీం సోదరుడు ఆ ప్రవక్త ప్రవచించిన సన్మార్గాలను పాటిస్తూ, పవిత్ర మిలాద్-ఉన్-నబీ పండగను ఇంటింటా భక్తిశ్రద్ధల మధ్య, ఆనందో త్సవాలతో జరుపుకోవాలని ఆయన సూచించారు. ప్రవక్త చెప్పిన శాంతి మార్గమే ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని, అందుకు అనుగుణంగా ముందుకెళ్లాలని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

# గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో గణపయ్యకు ఘనమైన వీడ్కోలు

**సూర్య కరీంనగర్ టౌన్**



విద్యారణ్యపురి రోడ్ నెంబర్-2 లో గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిత్యం నిత్య పూజలతో, అన్నదానాలతో, హారతులతో, భజనలతో కుంకుమ పూజలతలో పూజలు అందుకున్న గనపయ్య తొమ్మిదవ రోజు డీజే చప్పుళ్ల మోతల మధ్య దాండియా ఆటలతో, కోలాటాల స్టెప్పులతో నిర్వహించిన నిమజ్జన శోభాయాత్ర చూపరులను ఆకట్టుకుంది. గణపతి బొప్పా మోరియా అంటూ భక్తులు దేవుని కీర్తిస్తూ పారవశ్యానికి లోనయ్యారు.

# సీఎం, పిసిసి అధ్యక్షుడు పిలుపుమేరకు కార్యకర్తలను గెలిపించుకుంటాం

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాబోయే రెండు మూడు నెలల్లో బీసీల జనాభా లెక్క తేలాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు.సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు పిలుపు నిచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్ట పడి పనిచేసిన కార్యకర్తలను స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచలుగా, ఎంపిటిసిలుగా జడ్పిటిసిలుగా, ఎంపీపీలుగా, జడ్పీ చైర్మన్లుగా, మున్సిపల్ చైర్మన్ లుగా గెలిపించుకొని తీరుతామని స్పష్టం చేశారు. ఇందు కోసం అహర్నిశలు అందరం కలిసి కష్టపడి పని చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. జనాభా పరంగా బీసీలకు దక్కాల్సిన వాటా అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలకులు బీసీలను ఏమాత్రం పట్టించుకోలేదని, వారికి తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. బీసీలను చీమను చూసినట్టు చూశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు సమా న్యాయం జరుగుతుందని చెప్పారు. అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాహూల్ గాంధీ ని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా 24 గంటలు శ్రమిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటా తీసుకెళ్తామని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.



# అంగరంగ వైభవంగా సాగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ గణేష్ నవరాత్రోత్సవాలు..

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీరామ సాయి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ గణనాథుని నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు వినాయకుడి నవరాత్రి ఉత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగ కొనసాగాయి. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి చక్రధర ఆధ్వర్యంలో ప్రతిరోజు నిత్య పూజ కార్యక్రమాలు , కుంకుమార్చన , అన్న ప్రసాద వితరణ ,108 రకాల తో మహా నైవేద్యం, ప్రతిరోజు మహిళల దాండియా , కోలాట కార్యక్రమాలతో నవరాత్రి ఉత్సవాలను కాలనీవాసులు పండుగలా నిర్వహించారు.



సోమవారం జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి లడ్డు , కలశం వేలంపాటను చేపట్టారు. అనంతరం వినాయక నవరత్రోత్సవాలకు సహకరించిన దాతలు బూట్ల రాజేంద్రప్రసాద్ , కార్పొరేటర్ సల్ల శారద రవీందర్, పసుల రాములు, కాల్వ మల్లేశం , దుర్శెట్టి సంపత్ తదితరులను యూత్ సభ్యులు ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. అనంతరం జరిగిన వినాయక శోభాయాత్ర మహోత్సవానికి కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా యువకుల, మహిళల నృత్యాలు, పిల్లల ఆటపాటలతో , వినాయక దైవ నామస్మరణతో కాలనీ ప్రాంతం మార్మోగింది. నవరత్రోత్సవాల కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ బాధ్యులు, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి యూత్ అసోసియేషన్ బాధ్యులు చిందం నరసయ్య , సల్ల రాజయ్య, ఐతం వెంకన్న, మల్లేశం, గడప శేఖర్, బూట్ల కర్ణాకర్, రాజేందర్ , సుధాకర్ రెడ్డి , రాజి రెడ్డి, శ్రీనివాస్, మృత్యుంజయం, బండి కుమార్, మొగిలి , చిందమ్ అంజి, సాయి, సంతోష్, అక్షయ్, గణేష్, అనుమట్ల ప్రశాంత్, కొత్తూరు శ్రీనివాస్, జంగపల్లి వినయ్, మనోహర్, సాయి నిఖిత్, నాగరాజు, సాయి వంశీ, సాయి , రామ్ చరణ్ తదితరులతోపాటు కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు

**సూర్య హుజురాబాద్**

మాజీ ఎంపీ స్వర్గీయ ఒడితల రాజేశ్వరరావు 93వ జయంతి వేడుకలు బుధవారం పట్టణంలో కుటుంబ సభ్యులు,బంధువులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన రాజేశ్వరరావు విగ్రహానికి ఆయన కుమారులు వి.కిషన్ రావు,శ్రీనివాస్ రావు, సోదరుని కుమారుడు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు,కుటుంబ సభ్యులు పద్మశ్రీ ,అభిమానులు,ఆత్మీయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు మాట్లాడుతూ... మా నాన్న రాజేశ్వరరావు ఈ ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని అన్నారు,సాగునీరు,త్రాగునీటి సరఫరా కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని,పేదల పక్షాన నిలబడి వారికి కనీస అవసరాలు తీర్చడానికి ప్రయత్నం చేశాడని,గల్లి నుండి ఢిల్లీ వరకు అందరితో కలివిడిగా మెదిలి హుజురాబాద్ అభివృద్ధికి తనవంతు సహాయం చేశారని గుర్తు



చేసుకున్నారు. తాత ఆశయాలను కొనసాగిస్తూ,ప్రజలకు సేవ చేయడంలో ప్రణవ్ ముందు ఉంటున్నారని,రాబోయే కాలంలో హుజురాబాద్ ప్రజలకు ప్రణవ్ మరింత సేవ చేస్తారని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మాట్లాడుతూ.. హుజురాబాద్ ప్రాంతానికి వొడితల రాజేశ్వర్ రావు సేవలు మరువలేనివని,హుజురాబాద్ నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావున ఇక్కడి రైతుల అవసరాలకు గుర్తించి అప్పుడే కాకతీయ కేనాల్ ఈ ప్రాంతానికి రావడానికి కృషీ చేశారని,వారి కృషి వల్ల ఈనాడు హుజురాబాద్ ప్రాంతం సస్యశ్యామలంగా ఉందని అన్నారు.తాగునీటి సమస్యల బారిన పడకుండా ఉండేందుకు మంచినీటిని ఇంటి ఇంటికి అందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సుమారు ఎనిమిది కోట్లు ఆనాడే మంజూరు చేయించి 33 గ్రామాలకు మంచినీటి సరఫరా కోసం కృషి చేశారని అన్నారు.వారి అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆశయాలను కుటుంబ సభ్యులుగా ముందుకు తీసుకుపోతమని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### కిట్స్ కాలేజీలో..

మాజీ రాజ్యసభ సభ్యుడు కిట్స్ కాలేజి వ్యవస్థాపక చైర్మన్ ఒడితల రాజేశ్వరరావు జయంతి వేడుకలు కాలేజీ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాలేజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి ఇంద్రనీల్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోగేష్ పుండలిక్ , ఎన్సిసి ఇన్చార్జ్ మేజర్ డాక్టర్ కె రవీంద్రబాబు, అధ్యాపకుడు భాస్కర్ ప్రకాష్, ఆఫీసు సూపరిండెంట్ ఇందుర్తి నరేష్ కుమార్, వంశీ, శివారెడ్డి, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు

# జర్నలిస్టు యూనియన్ టీ డబ్లు జే ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా అతికం రాజశేఖర్ గౌడ్ నియామకం

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్ జిల్లా కేంద్రం లోని భగత్ నగర్ ఎల్ ఐసీ ఏజెంట్స్ భవన్ లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా జర్నలిస్టుయునియన్ టీ డబ్లూ జే ఎఫ్ మహాసభ లో జిల్లా ఉపాధ్యక్షులు గా ఆతికం రాజశేఖర్ గౌడ్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ఉత్తర్వులు జారీ చేసారు.నియామకం అయిన ఉమ్మడి జిల్లా కార్యవర్గం ను సన్మానించారు.తన నియామకం కు సహకరించిన రాష్ట్ర ,జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని జర్నలిస్టుల సమస్యల పై పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.



## కురుమ వార్డులో లడ్డు వేలం

### - లడ్డూను దక్కించుకున్న చిట్కూరి బీరయ్య ,పుల్ల రాజు

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లిలోని కురుమవార్డ్‌లో తొమ్మిది రోజులు పూజలు అందు కున్న మహాగణపతి విగ్నేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంవేలం పాటలో చిట్కూరి బీరయ్య పుల్ల రాజు మహా గణపతి యొక్క లడ్డు ప్రసాదాలు వచ్చిన భక్తులకు అందరికీ పంచి ఇచ్చారు. కొత్తపల్లి కురుమ యూత్ అందరి తరుపున వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆ మహా గణపతి యొక్క కృప కటా క్షాలు వారికి కుటుంబానికి ఎల్ల వేళలా వుండా లని కోరుకుంటున్నాము అని తెలిపారు.


## CHANGE OF NAME

C.Chandrakala (old name ) D/O C.Thimmanna, Flat no 103/13,Sri Rajeshwari Nilayam, near police station, Medipally village and Mandal Medchal Malkajgiri district 500098, Telangana. Shall hence-forth be known as C.Revathi (new name) W/O C.Raju for all pur-poses.



## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## మహా అన్నప్రసాధ వితరణ

**సూర్య వీణవంక**



వీణవంక మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి యువ నాయకుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ లక్ష్మక్కపల్లి గ్రామంలో మహాగణపతిని ప్రతిష్టాపర చేయడం ఆనవాయితీగా వస్తుందని వినా యకుడిని నెలకొల్పి భక్తుల నీరాజనాలు అందుకునే విధంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం అదృష్టమని అన్నారు. మా గ్రామంలో ప్రజలందరూ అందరు కలిసి ప్రశాంత్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా ఉండి ప్రజల జీవన విధానంలో ఉన్నతమై_నటువంటి మార్పులు వచ్చి గ్రామ ప్రజలు ఆనందంగా ఉండాలని కోరారు. మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు మహిళలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్ర యోగా ఛాంపియన్స్ కరీంనగర్ జిల్లా జట్టు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈనెల 14 , 15న సరూర్నగర్ స్టేడియంలో జరిగిన 11 వ రాష్ట్ర స్థాయి యోగాసనా క్రీడా పోటీలలో కరీంనగర్ జిల్లా జట్టు 116 పాయింట్స్ తో మొదటి స్థానం పొంది ఓవరాల్ ఛాంపియన్షిప్ కప్పును కైవసం చేసుకున్నట్లు కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సర్దార్ రవీందర్ సింగ్ నాగిరెడ్డి సిద్ధారెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పోటీలలో కరీంనగర్ జిల్లా క్రీడాకారులు అత్యున్నత ప్రతిభ కనబరిచి 7 బంగారు పథకాలు 4 రజిత పథకాలు నాలుగు కాంస్య పతకాలతో పాటు నాలుగు అయిదు ఆరవ స్థానాల్లో కూడా మరో ఆరుగురు క్రీడాకారులు కప్పును కైవసం చేసుకొనుటకు ప్రతిభ కనబరిచారని తెలిపారు.జిల్లా నుండి రాష్ట్రంలోనే అత్యధికంగా 16 మంది క్రీడాకారులు రాష్ట్ర జట్టు తరఫున అక్టోబర్ లో జరుగు జాతీయస్థాయి యోగాసన పోటీలలో పాల్గొనుటకు ఎంపికైనట్టు తెలిపారు ఛాంపియన్ షిప్ కైవేసం చేసుకున్న జిల్లా జట్టు క్రీడాకారులను డి వై ఎస్ ఓ శ్రీనివాసు యోగ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ సింగ్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ కార్యదర్శి సిద్ధారెడ్డి కోచులు రామకృష్ణ కిష్టయ్య మల్లేశ్వరి స్వరూప చారి ఉమ్మడి జిల్లాలోని యోగ అసోసి యేషన్ జగిత్యాల కార్యదర్శి మనోజ్ కుమార్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ రాజన్న సిరిసిల్ల కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు అబి.నందించారు.

## పద్మనగర్ విఘ్నేశ్వర సేవాసమితి లడ్డును ధక్కించుకున్న బొద్దుల పద్మ సత్యనారాయణ

**సూర్య కొత్తపల్లి**



పద్మా నగర్ విగ్నేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డును వేలంలో బొద్దుల పద్మ-సత్యనారాయణ 30,016 లకు దక్కించుకోగ మరియు ధనలక్ష్మి మాలను బోగ మునీశ్వరి-సతీష్ గార్లు 3,516/- దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ వేముల కవిత-చంద్రశేఖర్ మరియు పద్మనగర్ విఘ్నేశ్వర సేవాసమితి సభ్యులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల కేసులపై తీర్పులు



**సూర్య జగిత్యాల టౌన్**

వయోవృద్ధులను కొడుకులు,కోడళ్ల వేధింపులు, నిరాదరణకు గురిచేస్తున్న కేసుల్లో జిల్లాలో కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంరక్షణ చట్టము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్ వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద ఇచ్చిన తీర్పులను తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. వెల్కటూర్ మండలం పాశిగామకు చెందిన తల్లిదండ్రులు అత్తె మల్లయ్య, రాజవ్వలను నిరాదరిస్తున్న కుమారుడు వెంకటయ్య ప్రతి నెలా రూ.6 వేలు ఇస్తూ పోషణ,వైద్య ఖర్చులు సంరక్షణ చూసుకోవాలని, తల్లిదండ్రుల నుంచి గిఫ్ట్ డీడ్ చేసుకున్న 4 ఎకరాల భూమి నుంచి ఒక ఎకరం తండ్రి పేరిట తిరిగి పట్టా చేయించాలని ఆర్డీవో తీర్పునిచ్చారు. రాయికల్ మండలం తాట్లవాయి గ్రామానికి చెందిన దడిగొప్పుల రాములు,నర్సవ్వ అనే వృద్ధ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న తిరుపతి ప్రతి నెలా రూ.6 వేలు తల్లిదండ్రుల జీవితాంతం వరకు వారి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తూ పోషణ సంరక్షణ బాధ్యతలు చూసుకోవాలని, ఆదేశాలు అతిక్రమిస్తే జైలు శిక్షకు గురవుతారని ఈ కేసుల్లో ఆర్డీవో విచారణ జరిపి వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 ఛాప్టర్ -2 సెక్షన్ 9(1)(2) ప్రకారం తీర్పుల నిచ్చారు. కాగా సోమవారం జగిత్యాల పట్టణానికి చెందిన వేముల లీలావతి తన ఇద్దరు కుమారులు, కోడళ్లు వేధింపులకు గురిచేస్తు నిరాదరిస్తున్నారని, వారి నుంచి ప్రతి నెల పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ద్వారా ఫిర్యాదు చేసింది. ఈమేరకు సంబంధించిన వారికి ఆర్డీవో నోటీసులు జారీచేశారు. ఈ కేసుల విచారణలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్, కౌన్సెలింగ్ అధికారులు పి.సి.హన్మంత రెడ్డి ,వెల్మల ప్రకాష్ రావు,గౌరిశెట్టి విశ్వనాథం, జగిత్యాల డివిజన్ ట్రిబ్యునల్ సెక్షన్ సహాయకులు పద్మజ,ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య, జగిత్యాల డివిజన్ పరిధిలోని వివిధ మండలాల వృద్ధులైన నిరాదరణ కేసులకు సంబంధించిన తల్లిదండ్రులు, కొడుకులు, కోడళ్ళు, కూతుర్లు పాల్గొన్నారు.

## రాజారాం పల్లి వంతెన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**సూర్య ఎండపల్లి**



పాత గూడూరు రాజారాం పల్లి, మధ్య బ్రిడ్జి నిర్మాణపాలన త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ధర్మపురి నియోజక కన్వీనర్ కొమ్ము రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. సోమవా రం రాజారాం పల్లిలోని బ్రిడ్జ్ వద్ద నిర్మాణ పనులు పూర్తి చేయాలని నిరసన తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎండపల్లి మండలం రాజారాంపల్లి పాత గూడూరు వెళ్లే దారిలో గత రెండు సంవత్సరాల క్రితం నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటి నుంచి పనులు నత్త నడకగా సాగుతున్నాయని విమర్శించారు.ఇటీవల కురుస్తున్న వర్షానికి ,వాహన దారులు,ప్రజలకు చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నూతన వంతెన పనులు వేగవంతం చేయలేకపోతున్నారని అన్నారు. ప్రభుత్వ విప్ ఇటీవల బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించి అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించినా వంతెనపై విద్యుత్ స్తంభాలు లైన్ లు తీయక పోవడంతో, బ్రిడ్జిపై రాక పోకలు ప్రారంభించక పోవడంతో అటు ప్రజలకు,ఇటు వాహనాదారులకు ఇబ్బందిగా మారిందని. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, బస్సులు, లారీలు చక్రాలు పూర్తిగా చెడిపోతున్నాయని వాహనాదారులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకొని వంతెన పనులు వేగవంతం చేసి పూర్తి చేసే దిశగా ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే కరీంనగర్ నుండి రాయపట్నం వరకు గల హైవే రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టి ప్రజలకు ,వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ధర్మపురి నియోజక వర్గం అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు,మండల అధ్యక్షులు రావు హన్మంతు రావు,మండల ఉపాధ్యక్షులు గోపన వేణి గంగా చలం, ఏలేటి భాస్కర్ రెడ్డి,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన శోభాయాత్రను నిర్వహించుకోవాలి

**- కోరుట్ల సీఐ సురేష్ బాబు**

**సూర్య -కోరుట్ల**



గణేష్ నిమర్జనఉత్సవాలలో భాగంగాకోరుట్ల పట్టణంలో వినాయక నిమజ్జనం మంగళవారం నిర్వహిస్తుండగా ఇట్టి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు క్రమశిక్షణతో నిర్వహించుకోవాలని కోరుట్ల సిఐ సురేష్ బాబు అన్నారు. పట్టణ ము లోని గణేష్ మంటవ నిర్వాహకులు మంగళ వారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానము లోకి సాయంత్రం నాలుగు గంటల వరకే తమ విగ్రహాలనుక్రమశిక్షణతో తీసుకురావాలన్నారు. అలాగే పోలీస్ శాఖ, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారుల సూచనల మేరకు నిర్వాహకులు మెదులుకోవాలన్నారు. శోభాయాత్రలో పాల్గొనే యువకులు మద్యం సేవించి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ శోభాయాత్రలో ప్రతి వినాయక విగ్రహం వద్దసీసీ కెమెరాల నిఘ ఏర్పాటు చేయడం జరిగిందని దానిద్వారా శోభాయాత్రను పర్యవేక్షిస్తున్నమని యువకులుపోలీస్ శాఖ సూచనల కువ్యతిరేకంగా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## గణపయ్య మెడలో నాగుపాము ప్రత్యక్షం

**- జగిత్యాలలో వింత ఘటన**

**సూర్య జగిత్యాల**



గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల పట్టణంలో ఒక వింత చోటుచేసుకుంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పూజలు అందుకుంటున్న గణపతి మెడలోకి ఒక నాగుపాము చేరి ఆభరణంగా మారింది. పట్టణంలోని వాణినగర్లో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో 40 అడుగుల భారీ గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. భారీ విగ్రహంతో పాటు చిన్న గణేశుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి సోమవారం ఉదయం భక్తులందరూ పూజిస్తుండగా ఒక నాగుపాము వచ్చి పూజలు అందుకుంటున్న గణపతి మెడలోకి చేరింది. శివునికి ప్రీతిపాత్రమైన సోమవారం రోజున శివుని మెడలో ఆభరణంగా ఉండే నాగుపాము ఆయన కుమారుడైన గణపతి మెడలోకి వచ్చి చేరిందంటూ భక్తులు విశేషంగా చెప్పుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వినాయక మండపం వద్ద జే ఎం ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని పడకల్ గ్రామంలోని, వినాయక మండపం వద్ద సోమవారం జే ఎం ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిరెడ్డి అనూష మహేందర్ రెడ్డి దంపతులు అన్న ప్రసాదలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు మన్ననలు పొందుతున్న,జే ఎం ఆర్ ట్రస్ట్ సేవలకు ప్రజల నుండి ఆదరణ లభిస్తుంది, గ్రామస్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## వెలమ సంక్షేమ మండలి లంబోదరని లడ్డు రూ. 1,77,300

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలోని గణనాథుని లడ్డుకు 1,77,300 ధర పలికింది. సోమవారం నాడు పద్మనాయక కల్యాణ మండపంలో ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించిన వేలం పాటలో ఎండపల్లి మండలం అంబారి పేటకు చెందిన అన్నమనేని జలపతిరావు -భారతమ్మ కుమారులు అన్నమనేని సంజీవరావు-వనజ, అన్నమనేని సంతోష్ రావు-అజిత దక్కించుకున్నారు.

## మాతృభూమి యూత్ ఆధ్వర్యంలో కుంకు మార్చన

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో అంబేద్కర్ నగర్లోని మాతృభూమి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గణపతి మండపం లో అర్చకులు జంగం రాజేశం ఆధ్వర్యంలో మహిళలచే కుంకుమార్చన, కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అనంత రం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాతృభూమి యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాతృ భూమి యూత్ సభ్యులు, యాటం కృష్ణ, వంక హరీష్, దొబ్బల వెంకటేష్ వంక కృష్ణ, వంక సాయికుమార్, వంక ప్రశాంత్, కళ్యాణ్ వంక అజయ్ చిట్యాల రాజేష్, శనిగారపు రమేష్, బొల్లె రాజేందర్, వంక కిరణ్, చిట్యాల ప్రవీణ్, దర్శనపు సాయిరాం, వంక రాజు, తాళ్ల పెల్లి రాజేష్, శనిగారపు నరసయ్య, బెక్కం అంజయ్య, చిట్యాల శేఖర్, రామిండ్ల అవినాష్, బొల్లె కార్తీక్, వంక రామదాస్, కట్కూరి నరసయ్య, కుంచం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- సీఐ రామ్ నరసింహారెడ్డి**

**సూర్య ధర్మపురి**



గణేష్ శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం జరగనున్న గణేష్ నిమజ్జన స్థలాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. ధర్మపురిలో జరగనున్న గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు జరగకుండా, మండప నిర్వాహకులు పిల్లలు, వృద్ధుల పట్ల తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. గోదావరి వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి, ఎలాంటి అవాంఛనీయంగా జరగకుండా అటిష్టమైన బందోబస్తు ఏర్పాటుపై సిబ్బందికి సూచించారు. వీరి వెంట ధర్మపురి ఎస్సై మహేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఇద్దరు చిన్నారులపై కుక్కల దాడి

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో ఇద్దరు చిన్నారులపై వీధి కుక్కలు సోమవారం దాడి చేశాయి. గ్రామంలోని రెండవ వార్డులో పోతు రమేష్ కుమారుడు రాణా (9), బొమ్మిడి శశిధర్ కూతురు అధ్య శ్రీ (4) వారి ఇంటి ముందర ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు పిల్లలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. కుక్కలు దాడి చేస్తున్న సమయంలో రానా తల్లి గమనించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అప్పటికే కుక్కలు రానా మెడ పైన, చేతులపైన కరిచాయి. అంతలోనే పాప పైన కూడా కుక్కలు దాడి చేశాయి. చేతులు కాళ్ళ పైన గాయాలయాయి. గతంలో ఇదే గ్రామంలో వీధి కుక్కలు మేక పిల్లలపై దాడి చేసి చంపేశాయి. ఇప్పుడు చిన్న పిల్లలపై దాడి చేసి గాయాలు చేశాయి. ఇప్పటికైనా అధికారులు గ్రామంలో కుక్కల బెడద నుంచి కాపాడాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## ఉండేడలో ఘనంగా గణపతి హెూమం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని ఉండేడ గ్రామంలో గల్లి యూత్ గణపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం గ్రామానికి చెందిన పండితులు శివ శ్రీ ప్రశాంత్ శాస్త్రిల ఆధ్వర్యంలో యూత్ సభ్యులు గణపతి హెూమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరునికి యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం, గల్లీ యూత్ గణపతి, పద్మశాలి సంఘం గణపతి, అంబేద్కర్ కాలనీ గణపతి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.

## కొబ్బరికాయలో 4 చిప్పలు

**సూర్య జగిత్యాల**



గణపతి నవరాత్రుల్లో జిల్లాలోని పలు ప్రాం తాల్లో వింత ఘటనలు చోటు చేసుకుంటు న్నాయి. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో వింత జరిగింది. గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి వద్ద గురుస్వామి మానేరు గంగాధర్ సోమ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టగా అందులో నుండి 4 కొబ్బరి చిప్పలు బయట పడటం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. స్వామివారి మహిమ కారణంగానే కొబ్బరి కాయలో రెండు చిప్పలకు బదులు నాలుగు చిప్పలు బయట పడ్డాయని భక్తులు చర్చించుకున్నారు.

# మంథనిలో దేవాలయాలను సందర్శించిన మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు

**సూర్య మంథని రూరల్**

మంత్రపురిగా ప్రసిద్ధిగాంచిన మంథనిలో ఆధ్యాత్మికత ఉట్టిపడుతుందని,ఇక్కడి పురాతనమైన దేవాలయాలను సందర్శిస్తే ఎంతో తృప్తి కలుగుతుందని ప్రముఖ అంతర్జాతీయ మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు అన్నారు.సోమవారం మంథని పట్టణంలోని ఎంతో విశిష్టత కలిగిన శ్రీ భిక్షేశ్వర స్వామి,శ్రీ ఓంకారేశ్వర స్వామి,శ్రీ ఆంజనేయ స్వామి,శ్రీ మహాలక్ష్మి, శ్రీ శీలేశ్వర, శ్రీ సిద్దేశ్వర,శ్రీ గౌతమేశ్వర స్వామి, శ్రీ సీతారామ, శ్రీ బాల సరస్వతి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సతీ సమేతంగా ఈ మధ్యకాలంలో ప్రముఖ స్పోర్ట్స్ జర్నలిస్టులు, క్రికెట్ కామెంటేటర్లు మహావాది సుదీర్, విజయకుమార్‌ల మాతృమూర్తి స్వర్గస్తులైన సందర్భంగా వారి స్వగృహము వెళ్లి వారిని పరామర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో



మంథని గ్రామం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, మేధావుల గడ్డగా పేరొందిన మంథనికి రావడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. సనాతన సంప్రదాయాలను పాటిస్తున్న మంథనికి రావడం ఎంతో అదృష్టమని ఆయన భార్య ఉమామహేశ్వరి తెలిపారు.అనంతరం శ్రీ శీలేశ్వర, సిద్దేశ్వర దేవస్థానం, పెంజేరుకట్ట హనుమాన్ దేవాలయం తరపున లోకే మనోహర్ వెంకటపతి రాజు దంపతులు ఇరువురిని ఘనంగా సన్మానించి జ్ఞాపిక ను అందజేశారు. వెంకటపతి రాజు రాక సందర్భంగా పట్టణంలోని యువకులు ఆయన చూడడానికి ఇంత ఉత్సాహం చూపారు.భారతదేశం తరపున 1992,96 ప్రపంచకప్ లో ప్రాతినిధ్యం వహించారు. అలాగే 28 టెస్ట్ మ్యాచ్ ల్లో 93 వికెట్లు,53 వండే మ్యాచ్‌ల్లో 63 వికెట్లు సాధించారు.ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 589 వికెట్లు తీసుకున్నారు.2002 నుండి 2007 వరకు ఇండియన్ టీం సెలెక్టర్ గా కొనసాగారు. అఫ్ఘనిస్తాన్ టీంకు మెయిన్ కోచ్ గా వ్యవహరించారు. క్రికెట్ తో కొత్తగా ఎంటర్ అవుతున్న టీమ్ లకు ఐసీసీ కోచ్ గా నియమించింది. ప్రస్తుతం ఆయన క్రికెట్ కామెంటేటర్ గా కొనసాగుతున్నారు.ఆయన వెంట మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమాదేవి, సీనియర్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంతరావు, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్, పెంటరి రాజు తదితరులు ఉన్నారు.

# సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గంలో మనం నడవాలి

## - జిఎంలు సుధాకరరావు, వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గంలో మనం నడవాలని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఏపిఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ప్రముఖ సివిల్ ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతి సందర్భంగా రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.ఎం కార్యాలయంలో 'ఇంజనీర్స్ డే' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు హాజరై సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వారు మాట్లాడు తూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు. వారి నిరాడం బరత, భారత జాతి అభివృద్ధికి చూపిన అంకిత భావం




వలన వారికి భారతరత్న బిరుదు లభించి ందని, మన రాష్ట్రంలో మూసి నది వరదల నివా రణ ఆయన పనితనమే అని అన్నారు. ఆటోమా టిక్ వరద గేట్ల వ్యవస్థ తో పాటు అనేక సివిల్ ఇంజనీర్ పనులే గాక ఆర్థికపరమైన ఉత్తమ సలహాలను జాతి అభివృద్ధి కై అందించారని అన్నారు. గత 75 సంవత్సరాలలో భారత దేశం శాస్త్ర, సాంకేతిక, నిర్మాణ, మౌలిక వసతుల కల్పనలో, రక్షణ, అంతరిక్ష రంగాలలో శరవేగంగా పురోగాభివృద్ధి సాధించి ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. దీనిలో ఇంజనీర్ల పాత్ర అమోఘమని అన్నారు. రవాణా, సమాచార వ్యవస్థ సరిగా లేని ఆ రోజుల్లో తన కృషి ఎంతో విలువైన ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందని, వారి జీవితం తరతరాలకు ఆదర్శణమని పేర్కొన్నారు. మనం కూడా జాతి అభివృద్ధి కి మన వంతు పాత్ర నిర్వహించాలని అన్నారు. అనంతరం మైనింగ్ ఇంజనీర్ గుంజపడుగు రఘుపతి, సివిల్ ఇంజనీర్ ఎన్.రామకృష్ణలను ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ అధికారి జంగేటి రాజశేఖర్,ఐఈడీ డిజిఎం కే.చంద్రశేఖర్, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, సి హెచ్ పి డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, సివిల్ విభాగాధిపతి రాజేంద్ర ప్రసాద్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, నాణ్యత అధికారి బి.వి.సత్య నారాయణ, ఐటీ అధికారిని ఆర్.రాజేశ్వరి తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో సోమవారం అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు నిర్వహించారు. సెంటినరీ కాలనీ, పన్నూరు, రత్నాపూర్, కలవచర్ల, బేగంపేట,నాగపల్లి, ఆదివారం పేట, లద్నాపూర్, రాజాపూర్, రామయ్య పల్లె తదితర గ్రామాల నుండి వినాయక విగ్రహాలను నిమజ్జనానికి మంథని గోదావరి నది కి తరలించారు. కల్వచెర్ల విద్యానగర్ గణేష్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా విజేతకు 6" పొడవు గల తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు చేసిన వెండి గణపతి ప్రతిమ అందజేయడం జరిగింది. అలాగే ఈ లక్కీ లక్కీ డ్రా లో 90 మంది పాల్గొనడం జరిగింది దీని ద్వారా వచ్చిన మొత్తంను రామగిరి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు ఉపయోగించబడుదని టోకెన్ తీసుకొని సేవా కార్యక్రమంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమ రెడ్డి గారు కృతజ్ఞతలు



తెలిపారు అనంతరం కమిటీ సభ్యులు గణపతి వెండి ప్రతిమను కొంకా స్వరాజ్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంట పద్మ, లైన్స్ క్లబ్ డైరెక్టర్ డా.శరణ్య మారుతి యాదవ్,శంకర్, మాదాసి కనకయ్య, చింత రెడ్డి సదా రెడ్డి రాపల్లి సత్తయ్య ఎల్లంకి చంద్రమౌళి ఫెయ్యాల రమేష్ కొలిపాక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ 9వ వార్డ్ పాత బస్ స్టాండ్ వద్ద గల శ్రీ గణేష్ యూత్ వారి లడ్డు పాట రూ.35016/- కొండిల్ల .అనిల్ దక్కించుకోవడం జరిగింది. సెంటినరీ కాలనీ శ్రీ శివాజీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రులు పూజలందుకున్న లడ్డు ని రూ.10,216/- కైవసం చేసుకున్న లారీ ఓనర్ బెండే ప్రభాకర్ గౌడ్. కలవచర్ల గ్రామం గోకుల్ నగర్ యాదవ సంఘం గణపతి మండపం వద్ద నవరాత్రులు పూజ చేసిన లడ్డు వేలం పాట కార్యక్రమంలో రూ. 45,116/-కు బనుక అంజయ్య యాదవ్ దక్కించుకోవడం జరిగింది. కమిటీ సభ్యులు లడ్డూ ప్రసాదాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అనంతరం గణపతి దేవున్ని వాడవాడలో ఊరేగింపుగా మహిళామణుల కోలాటాలతో నిమజ్జనానికి బయలుదేరారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని నిమజ్జనం చేసేందుకు ప్రత్యేక వాహనంలో.. మహిళల కోలాట నృత్యాల మధ్య వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. నాగేపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో గణపతి విగ్రహ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.

# మంత్రి సంజయ్‌ని కలిసిన సదాశయ ఫౌండేషన్

## - జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మా చారి

**సూర్య ఓదెల**

సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి సోమవారం రోజు కరీంనగర్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి వినతి పత్రం అందజేశరు. సదాశయ ఫౌడేషన్ గురించి వివరించిన ఆయన శరీర, నేత్ర, చర్మదానాలను ప్రోత్సహిస్తూ ఈ అంశాన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో పొందుపరచాలని ప్రతి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు సేవలు అందించే నేత్ర సేకరణ సిబ్బంది నియమించాలని కోరారు. చాలామంది తమ నేత్రాలను ఇవ్వడానికి ముందుకు వచ్చిన సేకరించే సిబ్బంది లేక చాలా సందర్భాల్లో వదిలి వేయవలసి వస్తుందని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్నియా సేకరణ చేసే సిబ్బందిని నియమించడం వలన కార్నియా అందత్వ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మంత్రికి వివరించారు. మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ సదాశయ గత 16 సంవత్సరాలుగా అవయవ శరీర దానాల పై సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. అలాగే ఓదెల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా గుర్తించాలని సంబంధిత అధికారులతో మాట్లాడుతానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మెరుగు సారంగం, తుమ్మ మధుకర్,భారత్ గ్యాస్ సత్యనారాయణ, శాతాల కుమారు,రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ యూనియన్‌కు

# 'ముద్దసాని' సేవలు గణనీయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకుడు ముద్దసాని రఘువీరా రెడ్డి సేవలు గణనీయమని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి అన్నారు. ముద్దసాని ఏడవ వర్ధంతి సందర్భంగా సెంటినరీ కాలనీలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. సింగరేణి కార్మికులకు ఆయన సేవలు మరువలేనివని ఆయన అన్నారు. ముద్దసాని లేని లోటు తీర్చలేనిది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్, ఊరేటి రమేష్, వి.రవిశంకర్, సందీప్, భాస్కర్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయకుడికి వీడ్కోలు

## -గ్రామ గ్రామాన వినాయక నిమజ్జనం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

భాద్రపద మాసంలోని చతుర్థి తిథి నుండి తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజించిన ఆది దేవుడు వినాయకుడిని గంగమ్మ తల్లి ఒడికి ప్రజలు, భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. మండల పరిధిలోని హుస్సేన్ మియా వాగు, మానేరు నది లలో విగ్నేశ్వర స్వాములవారి ని సోమవారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ఆనంద కోలాహల మధ్య నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన 119 వినాయక విగ్రహాలను అందంగా అలంకరించిన వాహనాల్లో డప్పు చప్పులతో, కీర్తనలతో, మహిళల కోలాటాలతో గణేష్ కమిటీ సభ్యులు, భక్తులు నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం కోసం పోలీస్ శాఖ, పంచాయతీ, రెవిన్యూ, విద్యుత్ శాఖలు సమన్వయంతో మండపాల నిర్వాహకులకు నిమజ్జనం సమయాన్ని కేటాయించారు. దానికి అనుగుణంగా మండపాల నిర్వాహకులు వారికి కేటాయించిన రూట్ లో తమ వినాయక విగ్రహాలను అందంగా అలంకరింపజేసుకొని భక్తులకు దర్శనాన్ని కల్పించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తండోపతండాలుగా భక్తులు తరలివచ్చి వినాయక విగ్రహానికి మంగళ హారతులు ఇచ్చి, కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మండపాల వద్ద లడ్డు ప్రసాదం కు వేలం పాటలు, డ్రా నిర్వహించి భక్తులకు అందజేశారు. నిర్వాహకులు పులిహోర, అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్ తమ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.





# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

### - గ్రామ గ్రామాన గణపతిల ఊరేగింపులు

**సూర్య, హుజురాబాద్**

తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా పూజలు అందుకున్న వినాయకుడి నిమజ్జన కార్యక్రమం సోమవారం హుజూరాబాద్ లో ప్రజలు భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. హుజురాబాద్ పట్టణంతోపాటు మండలంలో గ్రామ గ్రామాన గణేష్ నిమజ్జన వేడుకలు ఆయా గ్రామాల చెరువుల్లో ప్రజలు నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన సుమారు 120 వినాయక మండపాల్లో వినాయకులను ఆయా మంటప నిర్వాహకులు వాహనాల్లో అందంగా తయారు చేసి డబ్బు చప్పులతో నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ భజనలు చేస్తూ ఊరేగింపుగా తీసుకొని పట్టణ శివారులోని కాకతీయ కాలువలో నిమజ్జనం చేశారు. పట్టణ నడిబొడ్డున మున్సిపల్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన ఉత్సవ విగ్రహాల ఊరేగింపు స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. పట్టణంలోని వినాయకులకు రూట్ మ్యాప్ అందించి దాని ప్రకారం వినాయకులను వివిధ మార్గాల గుండా పట్టణంలో ఊరేగించి నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా అందంగా అలంకరింపజేసిన వాహనాలకు మున్సిపల్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ నిర్మల, మున్సిపల్ కమిషనర్ ఎస్ సమ్మయ్య,ఏఈ సాంబరాజు, మేనేజర్ భూపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు కళాకారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. నిమజ్జనం ను కాకతీయ కాలువ వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ గంధేరాధిక కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వినాయక నిమజ్జనం సోమవారం తెల్లవారుజాము వరకు జరిగింది.

**ప్రత్యేక బందోబస్తు**

వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు హుజురాబాద్ టౌన్ సిఐ జి తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్‌లు భారీ బందోబస్తు నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో పోలీసులను పహారాకు నియమించారు. నిమజ్జనం ప్రాంతంలో కూడా బందోబస్తు చేశారు. నిమజ్జన ప్రాంతంలో హుజురాబాద్ ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి పనిచేశారు. చెల్పూర్ పిహెచ్సి డాక్టర్ హుస్సేన్ సత్యం నరేందర్ సౌందర్య సరస్వతిలు మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ప్రజలకు కావలసిన మందులను అందజేశారు. మున్సిపల్ సిబ్బంది ఆది సోమ వారాలలో విస్తృతంగా గణేష్ నిమజ్జనం కోసం సేవలను అందించారు.

## రోడ్ల పైన నిలిచిన ఇసుక లారీలతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

**సూర్య, శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో రోజు రోజుకి ప్రజలు ప్రయాణం చేయాలంటేనే ప్రాణ సంకటనగా మారింది. మొలంగూర్ గ్రామ రోడ్ ఇసుక కోసం వెళ్లే క్వారీల లారీల కోసమే రోడ్లు అన్నట్లుగా మారిపోయింది. గ్రామంలో అధిక లోడుతో వేగంగా లారీల్లో ఇసుక వెళ్లడంతో గ్రామం నుంచి ప్రయాణికులు కరీంనగర్, హుజరాబాద్, వెళ్ళుటకు ఇసుక లారీల వల్ల ప్రజలకు ప్రయాణం అంటేనే ప్రాణ సంకటన మారుతున్నాయి ఇసుక కోసం క్వారీలకు వెళ్లే లారీల కోసమే రోడ్డు ఉన్నాయంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తు గ్రామంలో ఇండ్లలోకి విపరీతమైన దుమ్ము ధూళి సోకి దగ్గు జ్వరాల బారిన పడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు మరోవైపు ఎక్కడ పడితే అక్కడ లారీ డ్రైవర్లు లారీలను రోడ్ల మధ్యలోనే నిబంధనలకు విరుద్ధంగా నిలిపి వేసి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం ఒక గమనార్థం వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా చల్లూరు వాగు నుంచి వీణవంక అందాల పెళ్లి మొలంగూర్ మీదుగా హుస్నాబాద్ వైపు ఇసుక కోసం ఇసుక క్వారీలకు వందల్లో లారీలు వస్తున్నాయి



అయితే ఆయా క్వారీల్లో ఇసుక కోసం వచ్చిన లారీలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నిలిపివేయడంతో ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను ప్రజాప్రతినిధులను ప్రజలు కోరారు లేనియెడల రోడ్లపై నిరసన వ్యక్తం చేస్తామని వారు తెలిపారు.

## గుంతల మాయం, గుండెల్లో భయం

- **రాజకీయ నాయకులు మారిన చేసింది ఏమీ లేదు**
- **రోడ్లన్నీ గోతుల మయం, వాహనదారుల్లో గుండెల్లో భయం**
- **రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న జనం**
- **రోడ్లను బాగు చేయండి స్థానికులు, వాహనాదారులు**

**సూర్య కొత్తపల్లి**

గంగాధర మండలంలోని గర్షకుర్తి నుండి గంగాధర, ఆచంపల్లి , బోయినీపల్లి, విలాసాగర్, కాసారం,ఎటు పోదామన్న రోడ్లు అన్ని వెళ్లే దారిలో రోడ్లు గుంతలమయమైంది. రోడ్డు మొత్తం అడుగడుగునా గుంతలు పడటంతో ఏ మార్గం వెంట వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి మండల కేంద్రానికి వెళ్లాలన్న సిరిసిల్ల పోవాలన్న, కరీంనగర్ పోవాలన్న ప్రతిరోజు వెళ్లే అధికారులు, ప్రజా ప్రతినిధులు గుంతలను తప్పించుకొని పోవడం తప్ప, వరమ్మత్తులు చేసిన దాఖలు లేవు. ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు రహదారిపై తిరుగుతుంటాయి. గుంత వద్ద ద్విచక్ర వాహనాలు పల్టీ కొడుతున్నాయి. ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారిన గుంతల పరిస్థితి ఇంతేనా అని పలువురు వాపోతున్నారు. గుంతల మయంగా మారి అస్యవస్యంగా తయారయ్యే. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు ఇంకా పూర్తిగా దెబ్బతిని మరింత అద్వానంగా మారడంతో రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహన దారులు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులకు. ప్రజాప్రతి నిధులకు ఎంత మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకోవడంలేదని చెబుతున్నారు. రోడ్డుపై ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గుంతల మయంగా మారిన రోడ్లను బాగు చేయాలని ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

## గణపతి ఉత్సవాలలో ఒగ్గు కళాకారులతో కథ

**సూర్య శంకరపట్నం**



మండల పరిధిలోని అంబాలాపూర్ గ్రామంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఆదివారం నాడు గ్రామంలో పిల్లలు పెద్దలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఘనంగా గణనాథుని పూజించి గణపతి మండలి ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారులచే మండపం వద్ద నల్ల పోచమ్మ కథ కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దామెర అశోక్, బొజ్జ చంద్రం, సముద్రాల రాయమల్లు, సముద్రాల ప్రవీణ్, నవీన్, రాజకుమార్, యాట అంజి, తిరుపతి, అజయ్, సతీష్, సాగర్, హరీష్, భజన మండల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఫ్లడ్ లైట్ల ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు సోమవారం రాత్రి ఫ్లడ్ లైట్లను మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. 1,50 లక్షల రూపాయల తో నిర్మించిన లైట్లు ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, కౌన్సిలర్లు తొగరు సదానందం, ముత్యం రాజు, శ్రీనివాస్ గౌడ్, పాల కిషన్, కుమారస్వామి, మారేపల్లి సుశీల కేసి రెడ్డి లావణ్య, ముక్క రమేష్, ఎండి ఇమ్రాన్, కమిషనర్ సమ్మయ్య, భూపాల్ రెడ్డి ఏఈ సాంబ రాజు, ప్రతాపరాజు తదితరులు పాల్గొన్నారు

## భద్రత కట్టుదిట్టం ప్రశాంతంగా నిమజ్జనం

**సూర్య ఓదెల**

గణేష్ నవరాత్రులు ముగించుకొని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో గణేష్ నిమజ్జోత్సవాల్లో భాగంగా చెరువులు, కుంటల వద్ద శోభ యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రమాదాలకు నివారణ కోసం పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం రోజు పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఆయన పోలీస్ సిబ్బందికి పలు సూచనలు ,సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి అశోక్ రెడ్డి ,ఏఎస్ఐ సుధాకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని బుధవారం పేట గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క – కొమురయ్య గౌడ్ తండ్రి ఆరేల్లి వెంకటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పలువురు పరామర్శిం చారు.అనంతరం అరేల్లి వెంకటి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, సర్వాయి పాప న్న గౌడ సంఘం ఫౌండర్ సింగం సత్తయ్య గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ కోలా లక్ష్మణ్ గౌడ్, పొన్నం సత్యనారాయణ గౌడ్, మడ్డి తిరుపతి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన పూజలో ఎమ్మెల్యే

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి మినీ ట్యాంక్‌బండ్‌పై వినాయక నిమజ్జన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జనం పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, డాక్టర్ దాసరి మమతా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం స్థలం పరిశీలనలో తాసిల్దార్

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని ముత్తారం, రామసముద్రం చెరువును కొత్తగట్టు బొంకుంట చెరువుల వద్ద పరిశీలించారు సోమవారం గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు భాగంగా చెరువులను పరిశీలించి ఈ సందర్భంగా తహసిల్దార్ బత్తుల భాస్కర్ మాట్లాడుతూ గణేష్ విగ్రహాల నిమజ్జనం సమయంలో ఎటువంటి వంచనయ సంఘటన జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

## గణేష్ లడ్డు వేలంపాట దక్కించుకున్న అబ్బు హనుమంత్ రెడ్డి

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కాచాపూర్ లో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం గణేష్ లడ్డూ వేలం పాటలో అబ్బు హనుమంత్ రెడ్డి, తండ్రి ప్రభాకర్ రెడ్డి, దక్కించుకున్నాడు. వివరాల ప్రకారం కాచాపూర్‌లో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం లో వద్ద ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాలు ఏర్పాటు చేశారు. కాగా సోమవారం నాడు లడ్డు వేలంపాట నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు అబ్బు హనుమంత్ రెడ్డి,12,516 రూపాయలకు దక్కించుకున్నారు. వేలంపాటలో దక్కించుకున్న లడ్డూ ఆయనకు కమిటీ సభ్యులు సోమవారం అందజేయనున్నారు.

## పండ్ల పంపిణీ

**సూర్య-పెద్దపల్లి టౌన్**



మస్జిద్ ఉన్ నబీ సల్లల్లాహు అలైహి వసల్లమ్ పండుగను పురస్కరించుకొని, దావతే ఇస్లామీ ఇండియా యొక్క వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ గరీబ్ నవాజ్ రిలీఫ్ ఫౌండేషన్ (జిఎన్ఆర్ఎఫ్) ద్వారా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ ముఖ్యమైన సందర్భం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, స్ఫూర్తి హ్యాండికాప్డ్ స్కూల్ లో రోగులు మరియు విద్యార్థులకు తాజా పండ్లు పంపిణీ చేశారు. జిఎన్ఆర్ఎఫ్ సమాజ సేవ మరియు దయకు సంబంధించిన బంధాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో సభ్యులు సయీద్ మెహ్రాజ్, అరిఫ్, సయీద్ అక్బర్, నయ్యార్, సల్మాన్, అహ్మద్, ఇర్ఫాన్, మస్లేహుద్దీన్, తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో గణపయ్య నిమజ్జనం

**సూర్య వీణవంక**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా వీణవంక మండలంలో ఆయా గ్రామాల్లో 9 రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న ఆదిదేవుడు విఘ్నేశ్వరుడి నిమజ్జనోత్సవం సోమవారం రోజున రాత్రి ఘనంగా నిర్వహించిన మండల లోని భక్త కమిటీ సభ్యులు గణేష్ మండపాల వద్ద ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణాహుతి రాత్రి ప్రత్యేక పూజలు తదుపరి ఆయా గ్రామాల్లో వీధుల మీదుగా గణేశుడి శోభాయాత్ర కన్నుల పండుగగా నిర్వహించారు కోలాట బృందాల మధ్య గణేష్ ని భజనల మధ్య అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో గణేశుని శోభాయాత్ర ముగించుకొని నిమజ్జనం చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వీణవంక ఎస్సై తిరుపతి భారీ బందోబస్తు నిర్వహించారు నిమజ్జనం చేయుచోట విద్యుత్ లైట్లు సదు పాయాలు ఏర్పాటు చేశారు.

## చిన్నారి నక్షత్ర మృతి బాధాకరం

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

చిన్నారి నక్షత్ర మృతి బాధాకరమని, తనను ఎంతగానో కలచి వేసిందని సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గుండారపు కృష్ణ రెడ్డి హుస్నాబాద్‌కి వెళ్లి నక్షత్ర కుటుంబ సభ్యులను పరామర్శించారు. నక్షత్రకు అకాల మరణం సంభవించడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు దూస శ్రీనివాస్, యమగొండ బాల్ రెడ్డి, కొల బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ప్రారంభించిన కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణం బివై నగర్‌లోని షాదీఖానాలో ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ వారిచే ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరం ప్రారంభోత్సవం సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అత్యధిక మంది కార్మికులు ఉన్న సిరిసిల్లలో పేద ప్రజలు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యున్నతమైన ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ హైద్రాబాద్ వారి సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైతే శస్త్ర చికిత్సలు కూడా చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ శిబిరంలో నామోగ్రామ్ విభాగాన్ని కేకే మహేందర్ రెడ్డి ప్రారంభించగా నోటి క్యాన్సర్ విభాగాన్ని పీసీసీ సభ్యులు నాగుల సత్యనారాయణగౌడ్,



పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,గడ్డం నరసయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 25 సంవత్సరాలు పైబడిన మహిళలకు, బ్రెస్ట్ క్యాన్సర్, నోటి క్యాన్సర్ తోపాటు సర్వైకల్ క్యాన్సర్ డిటెక్షన్, మామోగ్రామ్, నీడల్ ఆస్పిరేషన్ సైటోలజీ మరియు సర్వైకల్ బయాప్సీ పరీక్షలు నిర్వహించారు. 25 సంవత్సరాల పైబడిన మహిళలలో తెల్లబట్ట, అధిక రక్తస్రావం, పొత్తికడుపులో నొప్పి, ఛాతీలో నొప్పి,చేతిలో గడ్డలు ఉన్నవారికి మందులు అందజేశారు. శిబిరంలో మొత్తం 164 మందికి పరీక్షలు నిర్వహించగా, నోటి క్యాన్సర్ పరీక్షలు 31 మంది పురుషులకు, 43 మహిళలకు నిర్వహించారు. 39 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్,51మందికి గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఎం.ఎన్.జే హాస్పిటల్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాసులకు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వసంతరావు,వేములవాడ ఏరియా హాస్పిటల్ సూపరెన్టెంట్ డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ తిలక్ రాజ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రజిత, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నయీమ్ జహ, డాక్టర్ లక్ష్మీప్రసన్న, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సర్వేశ్వర్ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుపు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**- వివరాలు వెల్లడించిన ఎస్సై రామ్మోహన్**

**సూర్య గంభీరావుపేట**




గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ ఐ బి.రామ్మోహన్ పేర్కొన్నారు..అయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గంభీరావుపేట మండలం జగదంబా తండా గ్రామ శివారులోని పెద్దమ్మ స్టేజి వద్ద ఆదివారం సాయంత్రం గాజుల వెంకటేష్ అనే వ్యక్తి గంజాయి అమ్ముతుండగా పట్టుకున్నట్లు తెలిపారు.అతని వద్ద నుండి 45గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని,వెంకటేష్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## నేడే ప్రజా పాలన దినోత్సవం

**-జాతీయ జెండాను ఆవిష్కరించనున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించనుంది.అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాట్లను ఏఓ రాంరెడ్డి, అధికారులు సమీక్షించారు.

**-ఇదీ షెడ్యూల్**

ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా ఉదయం 9:30 నిమిషాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తారు. అనంతరం ఆయన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకుంటారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు స్వాగతం పలుకుతారు. ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించగా తదనంతరం జాతీయ గీతాలాపన,తెలంగాణ గీతాలాపన ఉంటుంది. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను కూడా ఆయన పంపిణీ చేయనున్నారు.

## నూటొక్క నైవేద్యాలతో వినాయకుని పూజ

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలం కొండాపూర్ రెడ్డి సంఘం అధ్యక్షులు బొందుగుల దేవ రెడ్డి ఆధ్వర్యములో గ్రామ రెడ్డి సంఘంలో వినాయకునికి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి సోమవారం నూట ఒక్క నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమములో గ్రామ రెడ్డి సంఘ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ఆర్సి జిల్లా కన్వీనర్ ద్యావనపల్లి స్వప్న రావు నియామకం

**సూర్యా బోయినపల్లి**



కరీంనగర్ జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి కన్వీనర్‌గా బోయినపల్లి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ద్యావనపల్లి స్వప్న రావును రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు టి. సదానందం సోమవారం నియామక పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా స్వప్న రావు మాట్లాడుతూ మహిళలు, చిన్నపిల్లల, హక్కుల రక్షణ కొరకు వారి సమస్యలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. నా నియమా కానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామంలో గుంతలో మట్టి నింపిన కొండ శంకరయ్య

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో మిషన్ భగీరథ పనులతో సిసి రోడ్డు గుంతలు పడడంతో వాహ నాలకు ఇబ్బందిగా మారడంతో సోమవారం గ్రామ ఆటో యూనియన్ అధ్య క్షులు కొండ శంకరయ్య శ్రమదానం చేశారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా మట్టిని తీసుకొచ్చి తన సొంత ఖర్చులతో గుంతలు పూడ్చడం పై గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదినవేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ముస్లింల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేశారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకొని ఇంతే జామీ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ సలీం మాట్లాడుతూ ప్రవర్త చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా మెలగాలని అన్ని మతాలను గౌరవిస్తూ అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. హిందువుల పండుగలను గౌరవిస్తూ గణేష్ నిమజ్జనం ఉన్నందున మహమ్మద్ ప్రవక్త జన్మదిన కార్యక్రమాలను శుక్రవారం నాటికి వాయిదా వేసుకున్నట్లు వారు తెలిపారు. శుక్రవారం రోజున ఉదయం బైక్ ర్యాలీ,నమాజ్ తర్వాత శోభయాత్ర సాయంత్రం 8 గంటలకు అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆధ్యాత్మిక ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నట్లు సలీం తెలిపారు. ఇట్టి దైవ కార్యక్రమంలో హిందూ ముస్లింలు భారీగా పాల్గొని మంచిని మాత్రమే గ్రహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ నయీమ్,మహమ్మద్ మోసిన్,మహమ్మద్ రఫీయోద్దీన్,అంజద్,చాంద్ పాషా,అమీర్,జాకీర్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

### యూత్ సభ్యులకు కుర్తాలు
## అందచేసిన మాజీ ఎంపీటీసీ

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ శ్రీ రాజరాజేశ్వర యూత్ గ్రూప్ సభ్యులకు సోమవారం మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ కుర్తాలు అందజేశారు. అనంతరం యూత్ సభ్యులు మాజీ ఎంపీటీసీ ని శాలువాతో సన్మానించారు. వారు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో గణేష్ నిమజ్జనం నిర్వహించాలని కోరారు.

### గణపతికి 29 రకాల
## నైవేద్యాలు సమర్పించిన భక్తులు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద భక్తులు 29 రకాల నైవేద్యాలు సమర్పించి, దీపాలతో స్వామివారిని అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. గణేష్ యూత్ సభ్యులు,భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణపతి వద్ద ఘనంగా దీపోత్సవం

**సూర్య బోయినపల్లి**



వినాయక చవితి పర్వదినాలు పురస్కరించుకుని బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో బీసీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద మహిళా భక్తులచే ఘనంగా దీపోత్సవం నిర్వహించారు. స్వామివారి ఆకారాలలో ప్రమిదలను వరుసక్రమంలో ఉంచి చమురుతో కూడిన వత్తులను వెలిగించి దీపోత్సవం నిర్వహించారు. ఇట్టి దీపోత్స కార్యక్రమంలో బీసీ కాలనీ యూత్ సభ్యులు, యువకులు మహిళలలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లక్ష్యం నెరవేరాలంటే దృఢ సంకల్పం కావాలి

**- డాక్టరేట్ పొందిన కాషా గౌడ్‌కు ఘన సన్మానం**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**సూర్య గంభీరావుపేట**

ఎవరైనా తమ లక్ష్యం నెరవేర్చుకోవాలంటే దృఢ సంకల్పంతో ముందు కెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. కాశాగౌడ్ ఇటీవలే డాక్టరెట్ పొందిన సందర్భంగా శ్రీగాధ గ్రామంలోని గ్రామపంచాయతి ఆవరణలో సోమవారం రోజున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పర్శ హన్మాండ్లు ముందుగా కాశాగౌడ్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ మారుమూల గ్రామంలోని మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టిన కాశాగౌడ్ డాక్టరెట్ పొందడం గొప్పవిషయమన్నారు. సహకార సంఘాలపై తను చేసిన పరిశోధనలు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతాయని పర్శ హన్మాండ్లు అన్నారు. కష్టపడి పరిశోధనలు చేసి డాక్టరెట్ పొందిన కాశగౌడ్ కు పర్శ హన్మాండ్లు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. విద్యార్థులు, యువకులు కాశాగౌడ్ ను ఆదర్శం గా తీసుకొని ముందుకెళ్లాలని పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కత్తుల బాబు, మాజీ ఉపసర్పంచ్ ఆకారపు కాశి నాయకులు బాలరాజు, యాద గౌడ్, వెంకటస్వామి, శ్రీనివాస్, కార్తిక్, గణేష్, ప్రశాంత్, సతీష్, రాజు, దేవరాజు, సురేష్, సంపత్, మల్లేష్, రాము పాల్గొన్నారు.



# పోయిరావయ్యా.... బొజ్జ గణపయ్యా....





తొమ్మిది రోజులపాటు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుడికి సోమవారం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులు ఘనం గా వీడ్కోలు పలికారు. నృత్య ప్రదర్శనలు, మేళ తాళాల మధ్య ప్రత్యేకంగా అలంకరణ చేసిన గణనాథులను పట్టణం లోని పురవీధులలో తిప్పుతూ గంగమ్మ ఒడికి చేర్చారు. చిన్న పెద్దలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పెద్దపల్లి పట్టణం లోని మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు, మున్సిపల్ చైర్మన్ మమతా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ లతో కలిసి నిమజ్జన వేడుకలను ప్రారంభించారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో గణేష్ శోభయాత్ర నిమజ్జనం జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

సూర్య పెద్దపల్లి ప్రతినిధి









## సేవా కార్యక్రమాలు చేపట్టడంలో రోటరీ క్లబ్ కు ఓ ప్రత్యేకత

### - కేంద్ర హెూం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్

02 సూర్య కరీంనగర్ ప్రతినిధి

రోటరీ క్లబ్ కరీంనగర్ చేస్తున్న సేవలు అభినందనీయని, సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ కు ప్రత్యేకత ఉందని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రోటరీ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో సోమవారం రోజున చైతన్యపురి మహాశక్తి ఆలయంలో నిర్వహించిన తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమానికి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ కరీంనగర్ , రోటరీ క్లబ్ మొయినాబాద్ సహకారంతో పది తోపుడు బండ్లను వీధి వ్యాపారులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ




మంత్రి బండి సంజయ్ కుమార్ ద్వారా సోమవారం రోజున వీధి వ్యాపారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వీధి వ్యాపారులతో మాట్లాడారు.రోజువారి ఆదాయం ఎలా ఉంటుంది, మీ కుటుంబ పోషణ సరిపోతుందా..? అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోటరీ క్లబ్ అందించిన తోపుడు బండిని కుటుంబ పోషణకు ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని ఇంజనీర్ లు జీవి కిషన్, పవన్ కృష్ణ, కిరణ్ కుమార్, అరవింద్, రామేందర్, రాజశేఖర్ లను కేంద్రమంత్రి బండి సంజయ్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి. కె. ఆనంద్, రోటరీ క్లబ్ కరీంనగర్ అధ్యక్షుడు జి. వెంకట కిషన్, కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ కార్పొరేటర్ చీటీ రామారావు, రామ్ మోహన్ రావు, ఆనంద్ కుమార్, పసుల తిరుపతి, ప్రభాకర్ రావు, చందర్ లక్ష్మీనారాయణ ,ఆంజనేయులు ,రాజేందర్, తిరుపతి, రోటరీ క్లబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - జిల్లావ్యాప్తంగా 580 మంది పోలీసు అధికారులు, సిబ్బందిచే పటిష్ట బందోబస్తు

సూర్య జగిత్యాల ప్రతినిధి

స్థానిక BLN గార్డెన్లో పోలీస్ అధికారులకు, సిబ్బందికి గణేష్ నిమజ్జనానికి సంబంధించిన భద్రతపరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బ్రీఫింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జనం ఉత్సవం సందర్భంగా ప్రజలు ఎక్కువగా రావడం జరుగుతుందని వారితో మర్యాదగా ప్రవర్తిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. నిమజ్జనోత్సవానికి భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా 580 మంది పోలీస్ అధికారులు సిబ్బందిచే పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ప్రశాంత నిమజ్జనానికి ప్రజలు సహకరించాలని కోరారు. పోలీస్ అధికారులు సిబ్బంది బందోబస్తు కేటాయించిన ప్రాంతం పై పూర్తి అవగాహన, చేయవలసినటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి






ఉండాలని అన్నారు. డ్యూటీ ప్రదేశం నుంచి ఎవరు ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్ళకూడదు అని డ్యూటీ పరంగా లేదా ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రఘు చందర్, రవీంద్ర కుమార్, రంగారెడ్డి, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, రామ్ నర్సింహారెడ్డి, రవి, కృష్ణారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కరీంనగర్ ఎల్ఎండి మానేరు డ్యామ్ తిమ్మాపూర్‌లో జాలరి వలకు చిక్కిన 28 కిలోల బొచ్చె చేప

సూర్య కరీంనగర్ ప్రతినిధి



## మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య తంగళ్లపల్లి

తంగళ్లపల్లి మండలంలోని కేసీఆర్ కాలనీలో కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కాలనీని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.స్మశాన వాటిక కోసం స్థలాన్ని గుర్తించాలని, నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తహసీల్దార్ జయంత్‌ను ఆదేశించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్,సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివప్రసాద్,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము, తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శాన్వి డిఫెన్స్ వినాయకుడి నిమజ్జనం

సూర్య కొత్తపల్లి



కొత్తపల్లి మండలంలోని శాన్వి డిఫెన్స్ కళాశాలకు చెందిన వినాయక విగ్రహాన్ని ఘనంగా కొత్తపెల్లి పట్టణంలో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున విద్యార్థిని, విద్యార్థుల ఆధ్వర్యంలో వివిధ నృత్యాలను నిర్వహించి డప్పు , చప్పులతో నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థిని ,విద్యార్థులు కళాశాల చైర్మన్ లెక్చరర్లు పాల్గొన్నారు.

## గంగమ్మ చెంతకు గణనాథుడు

కమాన్పూర్ సూర్య

కమాన్పూర్ మండలం పెంచికల్పేట్ గ్రామంలో నవరాత్రి పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ చెంతకు గణనాథుడు అంగరంగ వైభవంగా జరిగింది ఈ సందర్భంగా గ్రామస్తులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నవారు కొలిపాక చంద్రశేఖర్, అనవేన రాజేష్, అనవేన మహేష్, అనవేన రవి, గరిగంటి కుమార్, ఆది ప్రశాంత్, జునగారి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ పోలోతో....

# హైదరాబాద్ ఇండియాలో విలీనం



- నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలకు విమోచనం సెప్టెంబర్ 17...
- సర్దార్ పటేల్ ఉక్కుసంకల్పం నెరవేరిన రోజు
- భారత సార్వభౌమత్వానికి నిజాం తలవంచిన రోజు
- రజాకార్ల గుండెల్లో రైఫిల్ తూటాల వర్షం కురిసిన రోజు
- నిరంకుశ పాలనకు అంతం రోజు
- ఖాసిం రజ్వి క్రూరత్వానికి కటకటాల్లోకెళ్లిన రోజు
- గడీల గోడలు కూలిన రోజు
- ముువ్వన్నెల జెండారెపరెపలాడిన రోజు
- ప్రజలు ప్రజాస్వామ్య స్వేచ్ఛ వాయువులు పీల్చిన రోజు

ఆకలి కేకలనుండి ఆర్తనాదాలు వినిపిస్తాయి.అణచివేత నుండి ధిక్కారస్వరం పుడుతుంది.అన్యాయం, అకృత్యాలనుండి ప్రతిఘటన మొదలవుతుంది.దోపిడీ దౌర్జన్యాల నుండి తిరుగుబాట్లు తయారవుతాయి... అన్న మాటలు తెలంగాణ ప్రజల జీవితాలకు సంబంధించి అక్షర సత్యాలు.ఆనాటి దేశ్ ముఖ్ ల దౌర్జన్యాలకు, దొరల దోపిడీకి,రజాకార్ల అకృత్యాలకు,భూస్వాముల అణచివేతలకు వ్యతిరేకంగా... బాంచన్ కాల్మొక్త అన్న బతుకులు వరిసెలు చేతపట్టాయి.గులాంగిరి చేసిన మనుషులు గుత్పలందుకున్నారు.వరి నాటు వేయాల్సిన చేతులు కొడవళ్ళు ఎత్తాయి.పలుగు పార పట్టాల్సిన చేతులు గొడ్డళ్లు నూరాయి.పలక బలపం పట్టాల్సిన చేతులు కారాలు చల్లాయి.నాగలి దున్నాల్సిన చేతులు నాటు తుపాకులెక్కుపెట్టాయి. అనచబడ్డ ఆదివాసి బిడ్డల చేతులు విల్లంబులు సంధించాయి.గంజి నీళ్లు తాగిన గొంతులు గర్జించసాగాయి.బానిసత్వంలో మగ్గిన బతుకులు బరిగీసి నిలిచాయి.దగా పడ్డ పేద బతుకుల గుండెలు ప్రతీకారంతో రగిలాయి,దాడికి పూనుకున్నాయి.పోరాటం దిశగా నడిపాయి.

### తిరుగుబాటు గమనం

1945 లో రైతులు వెట్టి చాకిరి,భగీలా,నాగువడ్డీ, లెవి విధానాలకు జాగిర్దారి వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం రూపంలో తిరుగుబాటు మొదలెట్టారు.ఏడవ నిజాం పాలనలో జమీందారులు, దొరలు,దేశ్ముఖ్ ల చేతుల్లో ఎక్కువ భూమి కేంద్రీకృతం అయి పేదలను హీనంగా చూసేవాళ్ళు.కూలి ఇవ్వకుండా పనిచేయించుకునేవాళ్ళు. అన్యాయంగా భూములను లాక్కునేవాళ్ళు.సేద్యం చేసిన ఆరైతులు సగం కడుపులు నిండడమే కష్టంగా మారింది.పై పరిస్థితుల నుండి భూస్వాములకు వ్యతిరేకంగా మొదలైన సాయుధ పోరాటం ఆపై రజాకార్లకు వ్యతిరేకంగా,ఆతర్వాత నిజాంకు వ్యతిరేకంగా మారింది.



### స్వాతంత్ర్య దినోత్సవ సంబురాల - ప్రేరణలి

ఒకవైపు సాయుధ పోరాటం ఉధృతంగా జరుగుతున్న తరుణంలో 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి సంబరాలు జరుపుకుంటుంటే తెలంగాణ మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోయింది.స్వదేశీ సంస్థానాలు ఇండియాలో కలవాలా లేదా స్వతంత్రంగా ఉండాలా అన్నది వారి ఇష్టానికె వదిలేయడంతో నిజాం తన తన ఆధీనంలోనీ ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించుకోవాలనుకున్నాడు.కానీ ప్రజలకు మాత్రం ఇండియాలో కలవాలని కోరుకున్నారు.

### రజాకర్ సైన్యం - అరాచకాలు

నిజాం పాలనలో వివక్షలకు, దోపిడీలకు,దౌర్జన్యాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.దేశానికి స్వాతంత్రం రావడంతో ప్రజలు భారత సార్వభౌమ స్వేచ్ఛావాయువులు కోరుకున్నారు.ప్రజల్లో వస్తున్న నిరసన,వ్యతిరేకత, తిరుగుబాటులను అణచడానికై ఖాసిం రాజ్వికి లిరజాకార్లులి అనే ముస్లిం మిలిటరీని ఏర్పాటు చేయుటకు ఫర్మానా ఇచ్చాడు.రజాకార్లు అంతులేని అరాచకాలకు, ఆకృత్యాలకు,హత్యలకు, అఘాయిత్యాలకు పాల్పడ్డారు.మహిళలపై సామూహిక అత్యాచారాలు చేశారు.ఆడవాళ్లను వివస్త్రలను చేసి బతుకమ్మ ఆడించారు.రైతుల ధాన్యాన్ని బలవంతంగా లాక్కున్నారు.పన్నులు కట్టకపోతే ఊరి మీద పడి ధాన్యాన్ని దోచుకెళ్లేవాళ్ళు.వారి అన్యాయాన్ని ప్రతిఘటించి, దోపిడీని ఎదిరించిన ఉద్యమకారులను చిత్రహింసలు పెట్టేవాళ్ళు. బైరాన్ పల్లిలో 84 మందిని కాల్చి చంపారు.నిర్మల్ లో వెయ్యి మందిని ఉరితీశారు. పరకాలలో త్రివర్ణ పతాకావిష్కరణ చేస్తున్న ప్రజలపై కాల్పులు జరిపి 15 మందిని పొట్టన పెట్టుకున్నారు.గుండ్రంపల్లి పై దాడి చేసి ప్రజలను నీళ్లు లేని బావిలో పడేసి సామూహిక దహనం చేశారు.రజాకార్లు మానవత్వాన్ని మరిచి మారణకాండను సృష్టించారు.



### స్టాండ్ స్టిల్ ఒప్పందం - ఉల్లంఘన

హైదరాబాద్ ని వీలైతే స్వతంత్ర దేశంగా మార్చాలని లేదంటే పాకిస్తాన్లో కలపాలన్న నిజాం ప్రతిపాదనను గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ తిరస్కరించాడు. పూర్వం బ్రిటిష్ ప్రభుత్వంలో ఉన్నట్లే ఇండియన్ మిలిటరీ క్యాంపులు హైదరాబాదులో నిర్వహించుకొనుటకు నిజాం అంగీకరించాడు. దీన్ని రజాకార్ల నాయకుడు ఖాసిం రజ్వి తిరస్కరించి నిజాంపై ఒత్తిడి పెంచాడు. విదేశాంగ,రక్షణ, కమ్యూనికేషన్ మినహా భారత ప్రభుత్వ జోక్యాన్ని మినహాయించి మిలటరీ క్యాంపులు నిర్వహణ ఉండకూడదనే షరతుపై, ఏడాది పాటు కొనసాగుటకు 1947 నవంబర్ 29 స్టాండ్ స్టిల్ ఒప్పందం భారత ప్రభుత్వంతో కుదుర్చుకున్నాడు.అనతి కాలంలోనే ఒప్పందాన్ని ఉల్లంఘించి హైదరాబాదులో రహస్య ఆయుధ తయారీ కర్మగారాలను ఏర్పాటు చేశాడు.భారత కరెన్సీ తన రాజ్యంలో చెల్లదని ప్రకటించాడు.పాకిస్థాన్ కు 15 మిలియన్ పౌండ్ల అప్పు ఇచ్చాడు.ఆస్ట్రేలియా సిడ్నీ కాటన్ ద్వారా ఆయుధ దిగుమతులు చేసుకున్నాడు.1948 ఆగస్టు 21 యుఎన్ఓలో భారత్ పై ఫిర్యాదు చేశాడు. భారతదేశ నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ రాచపుండులా తయారై ఏనాటికైనా దేశ భద్రతకు,సమగ్రతకు ముప్పు వాటిల్లుతుందని సర్దార్ పటేల్ సైనిక చర్యకు పూనుకున్నాడు.

### ఆపరేషన్ పోలో

నిజాం సంస్థానంపై భారత ప్రభుత్వం మేజర్ జనరల్ చౌదరి ఆధ్వర్యంలో చేపట్టిన సైనిక చర్యే ఆపరేషన్ పోలో.1948 సెప్టెంబర్ 13 రోజున పశ్చిమ దిశ నుండి సోలాపూర్ - హైదరాబాద్ మార్గంలో జె ఎన్ చౌదరి, తూర్పు దిశ నుంచి విజయవాడ - హైదరాబాద్ మార్గంలో ఏ ఏ రుద్ర, బీరార్ నుండి శివ దత్త,నైరుతిన రాయచూరు నుండి రామ్ సింగ్ సైన్యాలు హైదరాబాదును చుట్టుముట్టాయి.సెప్టెంబర్ 17 సాయంత్రం ఐదు గంటలకు భారత సైన్యాలు సికింద్రాబాద్ చేరుకున్నాయి.రజాకార్ సైన్యాలు భారత సైన్యం ముందు మోకరిల్లాయి. ప్రధాని లాయక్ ఆలి రాజీనామాతో ప్రభుత్వం కూలిపోయింది.గత్యంతరం లేక నిజాం కాల్పుల విరమణకు అంగీకరించి, భారత భారత సార్వభౌమత్వానికి లొంగిపోతున్నట్లు ప్రకటించాడు.

సెప్టెంబర్ 17 ని విమోచన దినోత్సవంగా నిర్వహించినా,సమైక్యత దినోత్సవంగా పాటించినా, ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించినా అంతిమ ధ్యేయం ఆనాటి అమరులను స్మరించడమే. వారి త్యాగాలను స్మృశించడమే



- ముల్కల కుమార్
8919422721

## 19న జిఎం కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఈ నెల 19వ తేదీన ఆర్జీ-3 జిఎం కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి యాజమాన్యం వారికి ఇవ్వవలసిన హక్కుల సౌకర్యాల్లో మోసం చేయడం జరుగుతున్నదని, ప్రధానంగా వేతనాల పెంపు, లాభాల వాటా, లీవులు, పండుగ సెలవులు, సర్వీస్-పే, ఉద్యోగ భద్రత, ఉచిత వైద్యం, ప్రమాద బీమా, సీనియార్టీ ప్రకారం డెసిగ్నేషన్



మార్పు, నర్సరీ, సులబ్ లాంటి డిపార్ట్మెంట్ లో పిఎఫ్, బోనస్, వైద్యం తదితర సౌకర్యాలు కల్పించడం, ఖాళీ క్వార్టర్ లు కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని, ఒక్క రోజు పనికి రాకపోతే పెనాల్టీ 500 రికవరీ చేయడానికి వెంటనే రద్దు చేయాలని, తదితర డిమాండ్లతో జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని, కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు ఓదెలు, సది, శ్రీనివాస్, సంపత్, రాజయ్య, రమేష్, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో పలువురు సర్వే అధికారుల బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో పనిచేసే పలువురు సర్వే అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ సర్వే ఆఫీసర్ లు కొత్తగూడెం జెవిఆర్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పనిచేసే కె.మధుసూదన్ ను కొత్తగూడెం ఏరియా సర్వే ఆఫీస్ కు, కొత్తగూడెం జీకే ఓసీ లో పనిచేస్తున్న డి.వెంకటేశ్వర్లు ను కార్పొరేట్ సేఫ్టీ కి, ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 లో పనిచేస్తున్న జి.లక్ష్మి రాజు ను ఆర్జీ-1 జిఎం కార్యాలయం కు, డివైఎస్ఎస్ఓ లు మణుగూరు డివిజన్ పీకే ఓసీ లో పనిచేస్తున్న సిహెచ్.శ్రీనివాస్ ను కార్పొరేట్ సర్వే కు, కార్పొరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ లో పనిచేస్తున్న ఏ.నరసింహారావు ను మణుగూరు డివిజన్ పీకే ఓసీ కి, కొత్తగూడెం ఎల్లందు ఓసీపీ-2 లో పనిచేస్తున్న బోనగిరి నరేష్ ను కొత్తగూడెం జెవిఆర్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ కు, ఏపిఏ లో పనిచేస్తున్న వి.సాజన్ కుమార్ ను ఆర్జీ రీజియన్ స్కానర్ టీం కు, ఆర్జీ రీజియన్ స్కానర్ టీం లో పనిచేస్తున్న గుర్రాల రవీందర్ కుమార్ ను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ కు, శ్రీరాంపూర్ డివిజన్ ఆర్ కె-6 ఇంక్లైన్ లో పనిచేస్తున్న ఎస్.ప్రసాద్ వర్మ ను శ్రీరాంపూర్ డివిజన్ ఐకె-1ఏ ఇంక్లైన్ కు, శ్రీరాంపూర్ డివిజన్ ఐకె-1ఏ ఇంక్లైన్ లో పనిచేస్తున్న పి.కోటేశ్వర రావు ను అడ్రియాల గనికి, సర్వే ఆఫీసర్లు ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న టి.వెంకటేశ్వర్లు ను కార్పొరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ కు, ఇల్లందు జెకె-5 ఓసీ లో పనిచేస్తున్న బానోత్ నాగేశ్వర్ రావు ను కొత్తగూడెం జెవిఆర్ ఓసీపీ-2 కు, కొత్తగూడెం జెవిఆర్ ఓసీపీ-2 లో పనిచేస్తున్న డి.గంగాధర్ రావు ను ఎల్లందు కోయగూడెం ఓసీపీ-2 కు, ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న అబ్దుల్ నబీ ని ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్టుకు, ఆర్జీ-2 డివిజన్ జిఎం కార్యాలయం లో పనిచేస్తున్న ఆడెపు భాస్కర్ ను ఆర్జీ-1 డివిజన్ జిఎం కార్యాలయం కు, జూనియర్ సర్వే ఆఫీసర్ ఆర్జీ-1 డివిజన్ జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న పిప్పారం రవీందర్ ను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ కు బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

## - బైబై గణేషా అంటూ భక్తజనం వీడ్కోలు

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలో సోమవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. తొలి పూజలందుకునే గణపతి తొమ్మిది రోజుల పాటు భక్తుల చేత పూజలందుకుని కుడుములు, ఇతర నైవేద్యాలను ఆరగించి గంగ చెంతకు చేరారు. ఈసారి గణపతి నవరాత్రులు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఆద్యంతం సందడిగా సాగాయి. ప్రధాన చౌరస్తా విద్యుద్దీపకాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. ఈ నిమజ్జన ఉత్సవాలు యువతీ యువకుల కేరింతలు, నృత్యాల నడుమ శోభాయమానంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఊరేగింపు శోభాయాత్ర చూసేందుకు ప్రజలు పెద్ద మొత్తంలో తరలిరావడంతో పట్టణ ప్రధాన చౌరస్తా జనసంద్రమైంది. ఆధ్యాత్మికత ఒకవైపు..



రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ తోపాటు ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రధాన చౌరస్తాలో గణపతి బప్పా మోరియా అంటూ వేసిన స్టెప్పులు అదుర్స్ అనిపించే జోష్‌ఫుల్ ఎట్మాస్ఫియర్ సంతరించుకుంది. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం గతంలో కంటే ఈసారి పెద్ద మొత్తంలో ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, ఎక్కడ కూడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయిలో తమ ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టిందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి నిత్యం అండగా ఉండాలని వారు కోరారు. గణేశ్ నిమజ్జనోత్సవం ఉత్సవ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు సోమారపు సత్యనారాయణ, కోరుకంటి చందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి లత తదితలతో పాటు పలువురు కార్పొరేటర్లు, ఆయా రాజకీయ



పార్టీల ముఖ్య నేతలు గణనాథులకు స్వాగతం పలికారు. గణపతి బప్పా మోరియా.. అంటూ భక్తులు నినాదాలు చేస్తూ గణనాథునికి వీడ్కోలు పలకడం కనిపించింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు చేపట్టిన పటిష్ఠ బందోబస్తుతో నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.



# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల శంకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా, నేషనల్ అంబేద్కర్ అవార్డు గ్రహీత బత్తుల శంకర్ ను నియమిస్తూ జాతీయ కో-ఆర్డినేటర్ ఎస్.వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కడారం వినయ్ కుమార్ లు నియామక పత్రాన్ని అందజేశారు. పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీకి చెందిన బత్తుల శంకర్ సింగరేణి కార్మికుడిగా సేవలు అందించడమే కాక, దళిత సంఘాలు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. అణగారిన వర్గాల సమస్యల పరిష్కారంలో అపార అనుభవం కలిగిన బత్తుల శంకర్ ను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకుని నియామక పత్రాన్ని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు




మామిడిపల్లి బాపయ్య, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు ప్రతిపాదన, మేరకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్, వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ అందించారు. తనను నియమించిన జాతీయ, కోఆర్డినేటర్, రాష్ట్ర అధ్యక్షుడు, నియామకానికి సహకరించిన మామిడిపల్లి బాపయ్య, కొంకటి లక్ష్మణ్, బొంకూరి మధు తో పాటు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, గద్దర్ ఫౌండేషన్ నిర్వాహకులు, గద్దర్ అన్న తనయుడు సూర్య, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, గ్రేటర్ హైదరాబాద్ సిటీ అధ్యక్షులు కర్క నాగరాజు, జాతీయ నాయకులు స్వర్ణ, జాకబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, కలవల రామచందర్, రాష్ట్ర కార్యదర్శి, పాల రాజేశం, సాంబారి కొమురయ్య, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, జేరిపోతుల మహేందర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, వంతలపుల సంపత్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, లింగాల రామయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాల కిష్టయ్య, పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ బాల అంకుష్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలపతి, మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ రవికుమార్, మహాదేవపూర్,మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, పాల్గొన్నారు.

# బై బై గణేశా..గంగమ్మ ఒడికి గణనాథుడు

## - వేములవాడలో ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం

## - భక్తి శ్రద్ధలతో వినాయకుల శోభయాత్ర - పోలీసుల భారీ బందోబస్తు

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో సోమవారం గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా ముగిశాయి. గణేష్‌నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తొమ్మిది రోజుల పాటు భక్తులతో పూజలందుకొన్న గణనాథులను చివరి రోజు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, వాహనాల్లో నిలిపి మండపాల వద్దనుండి గణపతి బొప్పా మోరియా అంటూ భారీగా శోభ యాత్ర నిర్వహించి, డప్పు చప్పుళ్ళు, డీజే సౌండ్స్ మధ్య నృత్యాలు చేస్తూ సాగనంపుతూ ఆలయ గుడి చెరువులో నిమజ్జనం చేశారు. గణనాథుల





నిమజ్జనం కోసం మున్సిపల్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.భారీ క్రేన్లు, లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బందిని నియమించి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి నేతృత్వంలో పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గణపతుల శోభయాత్ర భక్తుల "జై భోలో గణేష్ మహారాజ్ కీ జై" అంటూ చక్కటి వాతావరణంలో భక్తి శ్రద్ధలతో శోభయాత్ర అధ్యంతం భక్తి భావాన్ని పెంపొందించేలా సాగి చివరకు గుడి చెరువులో నిమజ్జనం చేశారు. రాత్రి వరకు గణపతుల శోభయాత్ర సాగి అర్ద రాత్రి వరకు మొదటిరోజు నిమజ్జనం సాగగా ప్రశాంతంగా ముగిసింది. "పోయిరా గణపయ్యా... పోయిరావాయ్యు... అంటూ ఇక ఈ సంవత్సరానికి సెలవంటూ భక్తులు చివరిసారిగా మొక్కులు చెల్లించుకున్నారు. గణపతి నిమజ్జనం భక్తులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ , రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర పిలుపులో భాగంగా, తెలంగాణా రైతాంగ సాయు ధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల సీపీఐ పార్టీ జిల్లా కార్యాల యంలో వారోత్సవాల ముగింపు సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంతం రవి,సీపీఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుంటి వేణులు బద్దం ఎల్లారెడ్డి చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.వారు మాట్లా డుతూ 1947 ఆగస్టు 15 న దేశానికి స్వాతం త్రం వచ్చినా, తెలంగాణా నిజాం నియంతృత్వం లోనే ఉండటంచే అణిచివేతలు, నిర్బంధాలు, హింసలు ఎన్ని ఎదురైన భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం కామ్రేడ్ రావి నారాయ ణరెడ్డి,కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి,కామ్రేడ్ ముగ్ధుమ్ మొయినోద్దీన్ పిలుపుతో బందూ కులు, బరిశెలు, కారం,గొడ్డన్లు అందుకొని తెలంగాణ ప్రజలు నిజాం నవాబు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేశారని అన్నారు.1947 నుండి1948 సెప్టెంబర్ 17న తెలంగాణాకు విమోచనం లభించేంతవర కు ఎనలేని పోరాటాలు సీపీఐ చేసిందన్నారు. ఇందులో భాగంగా 3000 గ్రామాలు విముక్తి చేసే క్రమంలో 4500 మంది తెలంగాణా రైతాం గ సాయుధ పోరాట వీరులు అసువులు భాసారని వారిని స్మరించుకోవడమే సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలని నిర్వహిస్తున్నా మని తెలిపారు.ఈ ప్రాంతానికి చెందిన బద్దం ఎల్లా రెడ్డి, సింగిరెడ్డి భూపతిరెడ్డి,అనభేరి ప్రభాకర్, గడ్డం తిరుపతిరెడ్డి వంటి వారి జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు తెలువడం కోసం పాఠ్యపుస్తకా ల్లో చేర్చాలని అన్నారు.బద్దం ఎల్లారెడ్డి, సింగిరెడ్డి భూపతిరెడ్డిల విగ్రహాలను సిరిసిల్లలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాల న్నారు.ఈ సమావేశంలో సీపీఐ నాయకులు కామ్రేడ్ కడారి రాములు,నల్ల చంద్రమౌళి,అజ్జ వేణు, కె.వి అనసూర్య,సోమ నాగరాజు, తిరుపతి రెడ్డి,సీపీఐ పార్టీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంజనీర్స్-డే సందర్భంగా అధికారికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఇంజనీర్స్-డే సందర్భంగా సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్‌లో పనిచేస్తున్న డివైఎస్ఈ పి.రాజేంద్ర ప్రసాద్ ను అధికారులు, కాంట్రాక్టర్లు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సంద ర్భంగా కాంట్రాక్టర్లు మాట్లాడుతూ సింగరేణి కంపెనీ అభివృద్ధిలో ప్రధాన పాత్ర సివిల్ అధికారులదే అని, కార్మికుల సంక్షేమానికి బొగ్గు ఉత్పత్తిలో వీరి యొక్క పాత్ర ఉంటుందని, శాస్త్ర సాంకేతిక అభివృద్ధి నేటి ఇంజనీర్లదే రేపటి జాతి నిర్మాణ ప్రదాతలు వీరు సామాజిక సంక్షేమనికీ బాటలు వేస్తూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రపంచం లోనే భారతదేశాన్ని అగ్రగామి దేశంలో నిలపాలన్నదే సివిల్ ఇంజనీర్ల తపన అని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ అధికారులు ఎన్.రామకృష్ణ, బెల్లం శ్రీనివాస్, రంజిత్, కాంట్రాక్టర్స్ మొలుమూరి శ్రీనివాస్, కొమ్ము కుమార్, ఉగ్గే కుమార్, హైదర్, సంపత్, ఆకుల వెంకన్న, పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణపయ్య నిమజ్జనం

**సూర్య వీణవంక**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సంద ర్భంగా వీణవంక మండలంలో ఆయా గ్రామాల్లో 9 రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న ఆదిదేవుడు విఘ్నేశ్వరుడి నిమజ్జనోత్సవం సోమవారం రోజున రాత్రి ఘనంగా నిర్వహించిన మండల లోని భక్త కమిటీ సభ్యులు గణేష్ మండపాల వద్ద ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణాహుతి రాత్రి ప్రత్యేక పూజలు తదుపరి ఆయా గ్రామాల్లో వీధుల మీదుగా గణేశుడి శోభాయాత్ర కన్నుల పండుగగా నిర్వహించారు కోలాట బృందాల మధ్య గణేష్ ని భజనల మధ్య అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో గణేశుని శోభాయాత్ర ముగించుకొని నిమజ్జనం చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వీణవంక ఎస్సై తిరుపతి భారీ బందోబస్తు నిర్వహించారు నిమజ్జనం చేయుచోట విద్యుత్ లైట్లు సదుపాయాలు ఏర్పాటు చేశారు.

